# శతావధాని

సాహిత్య అవధాన లోకం లో ప్రముఖులయిన పరిమి
సూర్యనారాయణాచార్యుల వారిచే రచింపబడిన ఈ పద్యం చూడండి.
ఎంత చక్కగా "శతావధాని" అనే వాక్యానికి అర్థం వివరించారో

ప్రథమ పాదము జెప్పి పైని దండము పెట్టు
  నట్టి వాడేటి శతావధాని
నియమముల్ లేకున్న నేర్పుజూపింతు న
  న్నట్టి వాడేటి శతావధాని
వేమారు విషయంబు వినిపింపు మని యడ్గు
  నట్టి వాడేటి శతావధాని
ధారణా గరిమంబు దారిద్ర్యముగ నున్న
  యట్టి వాడేటి శతావధాని
దొంగతనముగ వ్రాతల దొంగి చూచు
  నట్టి వాడెట్లు తాను శతావధాని
వెదకి చూచిన నిసుమంత కొదవలేక
  శతావధానమ్ము సల్పి తాశ్చర్యలీల !!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ శతావధానం తెలుగు వారికే పరిమితమయిన యక్షము అని, తిన్నగాచేయగలిగితే ఈ యక్షములో కవిత్వమూ, ప్రతిభా, జ్ఞాపకశక్తీ, వివేకమూ, వినోదమూ, విడ్డూరము మొదలయిన వాటికి యోగభూమి అని పరిమి సూర్యనారాయణాచార్యుల వారు వివరించారు.

Keywords: SatAvadhAnam, Sata avadhAnam, parimi sUrya nArAyaNa gAru, kavitvamu, pratibha, gnApaka Sakti, vivEkamu, vinOdamu, yakshamu



PDF created with pdfFactory trial version www.pdffactory.com